క్లుప్తంగా

నల్లగొండ ఎంపీ టికెట్‌ను బీసీలకు కేటాయించాలి

మిర్యాలగూడ టౌన్ : త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్‌లో ఏ ఒక్క బీసీకి కూడా టికెట్ ఇవ్వలేదని, ఇతర రాజకీయ పార్టీలు ఇచ్చినప్పటికీ ఎన్నిక కాలేకపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ పార్లమెంటు ఎన్నికల్లో అయినా బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటించి బీసీలకు టికెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.

మినా కళాశాలలో రేపు మెగా వైద్యశిబిరం

మిర్యాలగూడ : పట్టణంలోని మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ ఎండీ మహమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతల్ తెలిపారు. వైద్య శిబిరంలో అధునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దేవరకొండ సీఐగా నర్సింహులు

దేవరకొండ : దేవరకొండ సీఐగా ఎం.నర్సింహులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన నాగభూషణరావు బదిలీపై వనపర్తి(రూరల్) వెళ్లగా ఆయన స్థానంలో నాగర్‌కర్నూలు జిల్లా డీసీఆర్బీలో విధులు నిర్వర్తిస్తున్న నర్సింములు బదిలీపై సీఐగా దేవరకొండకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా నరేష్

హాలియా : నెహ్రూ యువజన కేంద్రం నల్లగొండ జిల్లా యూత్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా హాలియా పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు ఆకుల నరేష్ నియమితులైయ్యారు. ఈమేరకు యూత్ అఫైర్స్‌అండ్ స్పోర్ట్స్ కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల నరేష్ మాట్లాడుతూ నెహ్రూ యువజన కేంద్రం అడ్వయిజరీ కమిటీ సభ్యుడిగా తనను ఎన్నుకోవడంపై ఆర్గనైజేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


చెట్లతోనే మానవ మనుగడ సాధ్యం

పెద్దవూర : చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశానుసారం మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనుముల ఎంఈఓ తరిరాము, పాఠశాల హెచ్‌ఎం డి బాలోజీ, వార్డెన్ కొల్లు బాలకష్ణ, ఉపాధ్యాయులు కూన్‌రెడ్డి రాంరెడ్డి, బి.కష్ణ, సురేందర్, శ్రీనునాయక్, షబ్బీర్, సైదులు, షాహీన్‌బేగం, సంధ్యా, శాంతి తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరులో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని వినతి

నిడమనూరు : మండల కేంద్రంలో సబ్ కోర్టు (సీనియర్ సివిల్ జడ్జి)ను ఏర్పాటు చేయాలని హైకోర్ట్ జడ్జిలు రాధారాణి, వినోద్ కుమార్‌లకు మండల కేంద్రానికి చెందిన న్యాయవాది బొల్లం శ్రీనివాస్ యాదవ్ వినతిపత్రం అందజేశారు. గురువారం హైదరాబాద్‌లో కలిసిన ఆయన నిడమనూరులో ఇప్పటికే జూనియర్ సివిల్ కోర్ట్ ఉన్నదని, సబ్ కోర్ట్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా




స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల అబ్యాస్ టెక్నో హైస్కూల్‌లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కరస్పాండెంట్‌గా ఎస్.లక్ష్మి, ప్రిన్సిపాల్‌గా కె.సిరి, ఎంఈఓ గా టి,నందిత, డీఈఓగా డి.రితిక, కలెక్టర్‌గా జి.హన్సికా, ఆర్‌జేడీ గా అక్షయ, ఎమ్మెల్యేగా కీర్తన వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, కరస్పాండెంట్ పుష్పలత, పాండురంగ, నరసింహారెడ్డి, నాగరాణి ఉన్నారు.

ఊబిలా రైస్ మిల్లు వ్యర్థాలు

- నిబంధనలకు విరుద్ధంగా గుంతలు తీసి పారబోత
- వాహనదారుల కళ్లలో పడుతున్న కాల్చిన వరి పొట్టు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



రహదారి పక్కన గుంతలు తీసి వదులుతున్న పారబాయిల్డ్ మిల్లు వ్యర్థాలు



మిల్లు బయట ఉన్న కాల్చిన వరిపొట్టు

కొండమల్లేపల్లి : కోట్లల్లో టర్నోవర్ సంపాదిస్తూ.. వ్యర్థాలను మాత్రం నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేస్తున్నారు..భరించలేని దుర్గంధం ఓ వైపు.. ఎగిసిపడే వరిపొట్టు మరో వైపు.. ఇలా రైస్ మిల్లు దరిదాపుల నుంచి ప్రయాణం చేయాలంటేనే చీత్కరించుకునే పరిస్థితి. కొండమల్లేపల్లి మండలంలోని రైస్ మిల్లు నిర్వాహకులు యథేచ్ఛగా నిబంధనలు తుంగలో తొక్కుతూ వ్యర్థాలను ఊబిని తలపించేలా విడుదల చేసూ సమీప పంట పొలాలను నష్టపరుస్తున్నారు. అంతా తెలిసినా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

యథేచ్ఛగా వ్యర్థాల విడుదల

సాధారణంగా రైస్ మిల్లు నిర్వహించే నిర్వాహకులు నిబంధనల మేరకు సెప్టిక్ ట్యాంక్ మాదిరిగా సిమెంట్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసుకొని అందులో వ్యర్థ (కెమికల్)జలాలను నిల్వ చేసుకొని తద్వారా దూర ప్రాంతాల్లో జన సంచారం లేని చోట పడవేయాల్సి ఉంటుంది. కానీ కొండమల్లేపల్లి మండల పరిధిలో నిర్వహిస్తున్న రైస్ మిల్లు నిర్వాహకులు మాత్రం రైస్ మిల్లును ఆనుకొని తమ సొంత స్థలం ఉందనే ధీమాతో ఇష్టమున్నట్లుగా వ్యవహరిస్తూ పెద్ద పెద్ద గుంతలను తవ్వుతూ వ్యర్థ జలాలను విడుదల చేస్తున్నారు. రోడ్డు పక్కనే పేరుకుపోయి వ్యర్థ జలాల్లో ఎవరైన పొరపాటు పడితే పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రదేశాల్లో మూగ జీవాలు సంచరిస్తుంటాయి. వ్యర్థ కుంటలో పడితే మృత్యువాతపడే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు తోడు చుట్టు కంపచెట్లు పెంచి మధ్యలో వ్యర్థ గుంతలను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఈ ప్రాంతం గుండా వెళ్లాలంటేనే వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు చీత్కరించుకునే పరిస్థితి నెలకొంది.

రోడ్డుకు ఇరువైపులా..

నల్లగొండ జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో కొండమల్లేపల్లి నుంచి గుమ్మడవెల్లికి వెళ్లే రహదారిలో ఐదు రైస్ మిల్లులు కొనసాగుతున్నాయి. అయితే ఇక్కడ కొనసాగుతున్న రైస్ మిల్లు నిర్వాహకులు మాత్రం రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. ఇదిలా ఉంటే వరి పొట్టుతో వచ్చిపోయే ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన దుర్గంధంతో ముక్కు మూసుకొని ప్రయాణించాల్సి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన నిబంధనలు పాటించని మిల్లులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు జారీ చేస్తాం



నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా రోడ్డు పక్కనే వ్యర్థ జలాలను విడుదల చేసే రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటాం. ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఈ విషయం మా దృష్టికి వచ్చింది.

– బాలరాజురెడ్డి, ఎంపీడీఓ, కొండమల్లేపల్లి

గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని నివారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నందిని

మిర్యాలగూడ : గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించాలని పలువురు ప్రజాప్రతినిధులు ధికారులను కోరారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నందినిరవితేజ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు తాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఇక వేసవికాలంలో ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటిని అందించాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లలితహాతీరాం నాయక్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ సైదులురెడ్డి, తహసీల్దార్ జవహర్‌లాల్ పాల్గొన్నారు.

రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలి

నిడమనూరు : రాజకీయాల్లో హుందాగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే భగత్‌కు కాంగ్రెస్ నాయకులు గురువారం హితబోధ చేశారు. నిడమనూరు కాంగ్రెస్ మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ విలేకరుల మాట్లాడుతూ పార్వతీపురం గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవం పేరుతో గ్రామంలో అలజడి సృష్టించడానికి బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేశారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ నూతన భవనానికి ఎన్ఆర్‌జీఎస్ నిధులు 20 లక్షలు వెచ్చిస్తే సర్పంచ్ మరో ఆరు లక్షలు సొంత నిధులు ఖర్చు చేశాడని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అబద్దాలు ఆడడం సరికాదన్నారు. దానిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమేనన్నారు. భవనం పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తే వారు ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమం నిర్వహిస్తారని, కానీ అది జరగలేదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సత్యంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో చిన వీరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ రవి, శ్రీను, దేవయ్య, ఇసాక్, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌కేవీ నుంచి సీఐటీయూలో చేరిక



సీఐటీయూలోకి ఆహ్వానిస్తున్న జూలకంటి

హాలియా : సాగర్ నియోజకవర్గ పరిధిలోని టీఆర్ఎస్‌కేవీ సంఘం నాయకులు ఎస్‌కే బషీర్ ఆధ్వర్యంలో సుమారు 250మంది కార్మికులు గురువారం హాలియా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా ఆ కార్మిక సంఘంలో చేరిన వారికి వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతకు ముందుగా కార్మిక సంఘం నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ సంఘంలో చేరిన వారిలో టీఆర్ఎస్‌కేవీ నాయకులు ఎస్‌కె బషీర్, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, ఆనందపాల్ రోశయ్య, గోవిందరాజు, ఎస్‌కె సైదుషైన్, కాట్నం వెంకటయ్య, సురేష్, పాపయ్యతో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, కోటేష్, కామేశ్వర్, గురువయ్య, శంకర్, లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

జాతీయ స్థాయి చిత్రలేఖనంలో విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల అమీర్ ఆర్ట్స్ అకాడమి నెల్లూరు వారు నిర్వహించిన ఆలిండియా చిల్డ్రన్ ఆర్ట్స్ కాంటెస్ట్‌లో శాస్త్ర స్కూల్‌కు చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభను చాటి పతకాలను సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, చిత్రకారుడు యినుగుర్తి విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. వివిధ విభాగాల్లో పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న ఆర్. జశ్వంత్, ఆరో తరగతి చదువుతున్న డి. హేమశ్రీ, ఏడో తరగతి చదువుతున్న బి. నిఖిల, 8వ తరగతి చదువుతున్న పి. నిఖితారెడ్డిలు గోల్డ్‌మెడల్స్‌లను సాధించగా మరో 15 మంది విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్‌రెడ్డి, శాస్త్ర స్కూల్ ప్రిన్సిపాల్స్ పి.సింధు, డి. మోహనకృష్ణ, చిత్రకారుడు విజయ్‌కుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



మిర్యాలగూడ టౌన్ : సీడీపీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 16న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు గురువారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియర్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అర్బన్ కార్యాలయంలో సిబ్బందికి సమ్మె నోటీసు అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో ఆ సంఘం ఉపాధ్యక్షులు ప్రమీల, జిల్లా కమిటీ సభ్యురాలు నాగమణి, రహిదాబేగం, అరుణ, కవిత, తిరుపతి రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్మికులు ఎంపీఓ రవికుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్రం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు నరసయ్య, కార్మికులు లక్ష్మీనరసింహ, అంజి, సునీత, యాదమ్మ, వెంకట్రాములు, మహేష్ పాల్గొన్నారు.

వేములపల్లి : ఈనెల 16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారికి ఆశాలతో కలిసి ఆయన సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, వడ్డెగాని సైదులు, విఘ్నేశ్వరి, రాధిక, లక్ష్మీ, హేమలత పాల్గొన్నారు.

పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే..



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. తెట్టకుంట, అల్వాల, శ్రీరాంపురం గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్‌రెడ్డి, నాగార్జునపేట, తిమ్మయ్యపాలెం, చింతలపాలెం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యం. విజయలక్ష్మీ, రాజవరం, జువ్విచెట్టుతండా, గట్టుమీదితండా తహసీల్దార్ యాదగిరి, పెద్దబావితండా, ఎర్రచెరువుతండా, జాల్‌తండా విద్యుత్ ఏఈ సౌజన్య, నెల్లికల్లు, గోడుమడక, బట్టువెంకన్నబావితండా పంచాయతీరాజ్ ఏఈ సైదులు, పిల్లిగుండ్లతండా, సఫావత్‌తండా, నాయకునితండా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, తిరుమలగిరి, శిల్గాపురం ఎంపీఓ పద్మ, కొంపల్లి, బోయగూడెం డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, రంగుండ్ల, తూటిపేటతండా, కిచ్చతండా ఎంపీడీవో ఖాజా అస్గర్‌ఆలీ, యల్లాపురంతండా, తునికినూతల, గర్కనట్‌తండా పశువైద్యాధికారి డాక్టర్ కేశవ్‌అజ్మీరా, యల్లాపురం, నేతాపురం, సుంకిశాలతండా వ్యవసాయశాఖ అధికారి జానకిరాములు, ధన్‌సింగ్‌తండా, సీతల్‌తండా, మేగ్యతండా ఇరిగేషన్ ఏఈఈ రవిలను ప్రభుత్వం నియమించింది.

త్రిపురారం ప్రత్యేకాధికారులు..

త్రిపురారం : త్రిపురారం మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు నియమించారు.త్రిపురారం, సత్యనారాయణపురానికి ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, రూప్ల తండా, లోక్యా తండా, అప్పలమ్మగూడెం తహసీల్దార్ గాజుల ప్రమీలా, పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట ఎంపీఓ భిక్షం రాజ్, బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్‌లకు పంచాయతీరాజ్ ఏఈ వెంకట్‌రెడ్డి, కాపువారిగూడెం, లచ్చతండా, పలుగుతండాలకు ఆర్‌అండ్‌బీ ఏఈఓ శ్రీనివాస్, దొంకతండా, బడాయి గడ్డలకు మిషన్‌భగీరథ ఏఈ ప్రవీణ్, దుగ్గెపల్లి, జీ అన్నారం, కంపాసాగర్‌లకు ఎన్నెస్పీ ఏఈఈ ఆయేషా, కామారెడ్డిగూడెం, కంపాలపల్లి, బృందావనపురం, కొణతాల పల్లికి ఎన్నెస్పీ ఏఈఈ నరేశ్, బెజ్జికల్, మర్రిగూడెంలకు ఏఓ పార్వతీ చౌహాన్, అంజన పల్లి, నీలాయి గూడెంలకు వీఏఎస్ జవహర్‌ప్రసాద్, మాటూర్, వస్తం తండాలకు హెచ్‌ఓ మురళి, కుంకుడు చెట్టు తండా, రాగడపలకు సూపరింటెండెంట్ సత్యప్రభ, చెన్నాయి పాలెం, సత్యంపాడు తండా, అల్వాల పాడులకు డిప్యూటీ తహసీల్దార్ సైదులును నియమించారు.

పెద్దవూర మండల అధికారులు

పెద్దవూర : సర్పంచ్‌ల పదవీకాలం గురువారం ముగియడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. బట్టుగూడెం, పెద్దవూర, పిన్నవూరలకు ఎంపీఓ కూన్‌రెడ్డి విజయాకుమారి, బసిరెడ్డిపల్లి, వెల్మగూడెం, గర్నెకుంటలకు ఎంపీడీఓ జి.లక్ష్మీ, పోతునూరు, పులిచర్లలకు తహసీల్దార్ ఎస్.సరోజ పావని, తుంగతుర్తి, పొట్టివానితండా, నాయినివానికుంటతండాలకు పీఆర్ ఏఈ రామకృష్ణ, లింగంపల్లి, తెప్పలమడుగు, చింతపల్లి జీపీలకు సూపరింటెండెంట్ హఫీజ్, చలకుర్తి, కుంకుడుచెట్టుతండా, నీమానాయక్‌తండాలకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, జయరాంతండా, పొట్టితండా, పర్వేదులలకు ఇరిగేషన్ ఏఈ మలయ్య, గేమ్యానాయక్‌తండా, కోమటికుంటతండా, ఊట్లపల్లిలకు మండల వ్యవసాయ అధికారి కె.సందీప్‌కుమార్, కొత్తలూరు, శిర్సనగండ్ల, పెద్దగూడెం గ్రామ పంచాయతీలకు ఎంపీఎస్‌ఓ రావుల సాలయ్యలను నియమించారు. వీరు నేటి నుంచి ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్నారు.

మాడుగులపల్లి మండల అధికారులు

మాడుగులపల్లి : గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో ప్రభుత్వం పంచాయతీలకు గురువారం ప్రత్యేకాధికారులను నియమించింది. మండలంలోని 28 గ్రామ పంచాయతీకు 10 మందికిపైగా ప్రత్యేకాధికారులను కేటాయించింది. గుర్రప్పగూడెం, ఇందుగులకు తహసీల్దార్ జమీరొద్దీన్, బొమ్మకల్, భీమనపల్లి, కల్వలపాలెంకు డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరి, చెరువుపల్లి, దాచారం, నారాయణపురంలకు సూపరింటెండెంట్ అండాలు, కన్నెకల్లు, గార్లకుంటపాలెం ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి, గోపాలపురం, ధర్మపురం, కేశాపురం, మాచినపల్లికి ఎంపీఎస్‌ఓ దామోదర్, కుక్కడం, గండ్రవానిగూడెంలకు ఎంపీఓ రవికుమార్, తోపుచర్ల, ఇసుకబావిగూడెం, సీత్యాతండాలకు ఇరిగేషన్ ఏఈ సాయిరెడ్డి, పాములపాడు, పోరెడ్డిగూడెంలకు పంచాయతీరాజ్ ఏఈ నరేష్, మాడుగులపల్లి, కొత్తగూడెంలకు ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, అభంగాపురం, గజలాపురం, పూసలపహాడ్‌లకు ఇరిగేషన్ ఏఈ పొందు, చిరుమర్తి, ఆగామోత్కూర్‌లకు ఏఓ సైదానాయక్‌ను నియమించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తాం



పట్టభద్రులకు దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న తీన్మార్ మల్లన్న

మిర్యాలగూడ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చింతపండు నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న) అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్, ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన పట్టభద్రులు ఈనెల 6తేదీలోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కేసీఆర్‌కు ఓట్లు వేసి గెలిపిస్తే ఢిల్లీలో అమ్ముకోవడం ఖాయమన్నారు. కేసీఆర్ చేసిన కుంభకోణాలపై విచారణ చేయాల్సిన బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చీకటి ఒప్పందాలు చేసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బిడ్డను స్పీకర్‌గా నియమించడంతోపాటు ఉప ముఖ్యమంత్రి పదవీని కట్టబెట్టిందన్నారు. పార్టీ ఆదేశిస్తే రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనైనా, భువనగిరి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, శ్రీనివాస్, చలపతిరావు, జలంధర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, సిద్ధునాయక్, ఐఎన్‌టీయూసీ నాయకుడు సోమయ్య

ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కో కన్వీనర్ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం పట్టణంలోని సాగర్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గాదగోని మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ సంఘం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు అమ్మడ బోయిన అర్జున్, వెంకటేష్ గౌడ్, సైదులు, శ్రీనివాస్, అశోక్, అంజి, రవి, సైదులు, వెంకన్న గౌడ్, శివ, పెద్ది సైదులు, కృష్ణ, సురేష్, అశోక్, మణి, శ్యాం, బాసాని గిరి, లక్ష్మణ్, సంతోష్, వెంకటేష్, మురళి, రాజు, నరేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



తిరుమలగిరి : అల్వాలలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అల్వాల గ్రామపంచాయతీలో ఎస్డీఎఫ్ నిధుల ద్వారా చేపట్టనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధిలో అల్వాల గ్రామపంచాయతీ మండలంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిద్దిని పాపిరెడ్డిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్, వర్కింగ్‌ప్రెసిడెంట్ కాంసాని చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రుబినాజానీ, గ్రామస్తులు నాంపల్లి సైదులు, బాక్షా రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సదాశివరెడ్డి, రాజు, రామలింగయ్య, కొండలు,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలి



అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు కొలుస్తున్న సూపర్‌వైజర్ నాగమణి

అడవిదేవులపల్లి : అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పిల్లల బరువులను తప్పని సరిగా చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల పోషణ స్థాయి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో 0–5 ఎళ్ల వయస్సు గల పిల్లల ఆరోగ్య పోషణ స్థాయిని తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎవరైన పిల్లలు సీవీఆర్‌లో ఉంటే వారిని గుర్తించి ఆకలి నిర్ధారణ పరీక్షలను మెడికల్ అధికారి ద్వారా నిర్వహించాలన్నారు. వారి బాలామృతం ప్లస్ అనే ఆహారాన్ని అదనంగా ఇవ్వాలన్నారు. అదే విధంగా తీవ్రలోపం ఉంటే పోషణలో ఉన్నవారిని ఎన్ఆర్‌సీకి రిఫర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తఅంగన్‌వాడీ టీచరు డి.సరిత, హెల్పర్ రోజా, అంగన్‌వాడీ పిల్లల తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ గౌసియాబేగం

పెద్దవూర : శిశువిక్రయాలు, బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, ఆడపిల్లల అక్రమ రవాణ చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ చలకుర్తి సెక్టార్ సూపర్‌వైజర్ గౌసియాభేగం అన్నారు గురువారం మండలంలోని రామన్నగూడెంతండా అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. చిన్న పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే 1098, మహిళలపై గృహ హింస, బలాత్కారం జరిగితే 181, ఏదైనా ప్రమాదంలో ఉంటే 100 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, వెంకటమ్మ, గ్రామస్తులు గుంటుక రామాంజిరెడ్డి, నక్కల సైదిరెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం



గోపాలపురం పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

మాడుగులపల్లి : సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని పలు గ్రామాల సర్పంచులకు గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. గోపాలపురం, పూసల పహాడ్‌లో గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచులు బోడె మణెమ్మ, చేపూరి నిర్మలను పూలమాల, శాలువాతో సత్కరించారు.

నిడమనూరు: మండలంలోని వేంపాడ్ గ్రామ పంచాయతీ పాలక వర్గానికి గురువారం డాన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. వేంపాడ్‌కు చెందిన డాన్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎస్‌జే పీటర్ సర్పంచ్ అర్వ స్వాతి అశోక్‌లతో పాటు వార్డు మెంబర్లను సన్మానించారు. ఐదేళ్ల పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి పాటు పడ్డారని పీటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నూనె నిరంజన్, వార్డు మెంబర్లు, స్థానికులు పాల్గొన్నారు.

డీసీపీకి పరామర్శ



వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న జానారెడ్డి

హాలియా : అనుముల మండలంలోని పంగవానికుంట తండాకు చెందిన డీసీపీ వెంకటేశ్వర్లు కుమారుడు చంద్రతేజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జానారెడ్డి గురువారం పంగవానికుంట తండా గ్రామంలో వారి నివాసానికి వెళ్లి డీసీపీ వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన చంద్రతేజ చిత్రపటానికి మాజీ మంత్రి జానారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫీజులు నియంత్రించాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ తెలంగాణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేశా రవికి వినతి పత్రం అందజేశారు. అధి ఫీజుల వసూలు చేసే ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం ఉపాధ్యక్షులు మురళి యాదవ్, తయ్యల్, బాసిత్, భిక్షం యాదవ్, కిరణ్, మహేష్ పాల్గొన్నారు.



డిప్యూటీ డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు